నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 24 | జూన్ | 2024 | పేజీలు : 8




## ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

కష్టపడితే ఆలస్యమైనా సరే విజయం తప్పక దరి చేరుతుంది

మంత్రి సీతక్క

నా గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా

ఎంపి పోరిక బలరాంనాయక్



2 లో



# లక్నవరం చెరువుపై హక్కు ఎవరిది?

ఐటీడీఏ.. రెవెన్యూ.. రిజర్వ్ ఫారెస్ట్.. నీటిపారుదల.. టూరిజం శాఖలలో ఎవరిది..!

అభివృద్ధి పేరుతో ఐలాండ్‌లో జరుగుతున్న విధ్వంసం

ప్రకృతి ప్రసాదించిన వనరుల దోపిడి

స్వచ్ఛమైన నీరు కలుషితానికి కారకులెవరు

కాకతీయుల వరప్రసాదాన్ని కలుషితం చేస్తుంది ఎవరు

ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తుంది ఎవరు

కలగానే మిగులుతున్న స్థానికులకు ఉపాధి జిల్లా

ఐలాండ్ త్రీ అప్పగింతలు పెద్ద ఎత్తున అక్రమాలు..?

కలెక్టర్ సమగ్ర విచారణతో బయటపడనున్న నిజాలు

ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 23 (మేజర్ న్యూస్): ప్రకృతి ప్రసాదించిన వరాలకు కాకతీయుల ముందు చూపు నైపుణ్యం ప్రస్తుతం లక్నవరం చెరువుకు మరిన్ని అందాలను తెచ్చిపెట్టింది. పక్షుల కిలకిల రాగాలతో చుట్టూ స్వచ్ఛమైన నీటితో మనసుని ఆకట్టుకునేలా లక్నవరం చెరువు రూపుదిద్దుకొంది.



పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రకృతి రమణీయత తను చాటి చెప్పేందుకు ఉమ్మడి రాష్ట్రం వ్యాప్తంగా మొట్టమొదటిసారిగా ఊయల వంతెనను లక్నవరంలో ఏర్పాటు చేసి అత్యంత ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో లక్నవరం చేర్చడంలో అప్పటి పాలకులు సఫలీకృతమయ్యారు. దీంతో

## ముత్యాలమ్మ దీవెనలతో కాలం సమృద్ధిగా కావాలి



- రైతన్నల ఇంట పంట సిరులు కురియాలి

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

- వాగుపై ఉన్న చెక్ డ్యాం గురించి ఆరా

2 లో

## అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కాపాడుకోవాలి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ఈ స్థాయికి వచ్చా

తన నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వానికి చెల్లించే ఫీజు తానే చెల్లిస్తా

రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

8 లో



## లక్నవరం చెరువు పై

# హక్కు ఎవరిది..?






మొదటి పేజీ తరువాయి..

పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరగడంతో స్వచ్ఛమైన తాగునీరు పూర్తి కలుషితనీరుగా మారిపోయింది. పర్యటకుల వ్యర్థాలని చెరువులోకి మళ్ళిస్తు స్వచ్ఛమైన నీటిని మురుగునీటిగా మారుస్తున్నారు. దీంతో స్వచ్ఛమైన నీరు తాగుదామనుకున్న స్థానికులకు కలుషిత నీరే దిక్కు అవుతుంది. పర్యాటకులను ఆకట్టుకోవడంతోపాటు స్థానికులకు ఉపాధి దొరుకుతుందని పర్యాటక రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వస్తుంది. ఇందులో భాగంగానే లక్నవరంలో అనేక అడ్వెంచర్ గేమ్స్, బోటింగ్, గాజు పలకల భవనాలను ఏర్పాటు చేసి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది.

గతంలో వచ్చే పర్యటన కోసం వంతెన మీద నడిచినందుకుగాను 10 రూపాయల టికెట్ వసూలు చేసి అంతే మొత్తంలో పర్యాటకులకు ఉచితంగా వాటర్ బాటిల్ కానీ టీ కానీ స్నాక్స్ కానీ అందజేస్తామని అప్పటి పర్యాటక అధికారులు ఊయల వంతెన ప్రారంభంలో బాహటంగా ప్రకటించారు. అయితే పర్యాటకుల వసతి సౌకర్యాలను పట్టించు కోకుండా కేవలం ఆదాయ వనరుగానే లక్నవరం ను అధికారులు దృష్టి సారించడం స్థానికుల ఉపాధికి, ఆశలకు శాపంగా మారింది. బోటింగ్ నుండి మొదలు రెస్టారెంట్ వరకు స్థానికులు ఒక్కరికి కూడా ఉపాధి కల్పించకపో వడం నేడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కాగా ఏజెన్సీ చట్టాల ప్రకారం స్థానిక గిరిజనులకు మాత్రమే అభివృద్ధి పనుల్లో



ESTABLISHMENT, OPERATION AND MAINTENANCE OF ADVENTURE ACTIVITIES / CAMPS AT LAKNAVARAM IN TELANGANA STATE ON LICENSE TO OPERATE BASIS

S/O. T. Chandrasekhar Reddy, H. No: 45/24-2-D-501, Near Trinity school, Ashok Nagar, Kurnool, Kurnool district through Sri T. Jithendra Reddy, Managing Director, its duly authorized signatory hereinafter called the SECOND PARTY (which expression shall unless excluded by or repugnant to the context include its successors in office and assigns) of the SECOND PARTY.

and

M/s Freakouts Adventure Solutions Pvt Ltd, a company incorporated by the Preferred Bidder under the Companies Act, 2013, having its registered office at 8-3-229/D/1/2, MCH No 314, Sravanthi Nagar,Yousufguda, Hyderabad, Telangana 500045, through Sri Vamsidhar Kothala, Managing Director, the Authorised Signatory, herein after called the THIRD PARTY (which expression shall unless excluded by or repugnant to the context include its successors in office and assigns) of the THIRD PARTY.

2. SUBJECT MATTER OF AGREEMENT

The subject matter of this Agreement is "Establishment, Operation and Maintenance of Adventure Activities / Camps at Laknavaram, Telangana State on "License to Operate Basis" as detailed in Schedule A.

3. DATE OF COMMENCEMENT OF AGREEMENT

This agreement shall commence from 1st day of June, 2022 (the start date) to 31st day of May, 2037 (the end date).

4. PERIOD OF CONTRACT AND EXTENSION

4.1. This Agreement shall be for a period of 15 (fifteen) years starting from the date of completion of Moratorium Period (which is 1 month from the date of execution of Agreement) i.e., 1st day of June, 2022.

4.2. This Agreement may have a scope for extension for another 5 (five) years, in the event of no default by the SECOND PARTY during the License period. The provisions

ఉపాధి పనుల్లో అవకాశాలు కల్పించాలి. అయితే ప్రస్తుతం లక్నవరం చెరువు పై అజమాయిషి రెవెన్యూ పరిధిలోకి వస్తుందా.. టూరిజం పరిధిలోకి వస్తుందా.. ఐటీడీఏ పరిధిలోకి వస్తుందా.. నీటిపారుదల శాఖ పరిధిలోకి వస్తుందా.. రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తుందా అన్న చర్చ సాగుతుంది. చట్టాల ప్రకారం చెరువు అభివృద్ధి ఎవరి పరిధిలోకి వచ్చిన స్థానిక గిరిజనులకు మాత్రం ఉపాధి కల్పన అంతిమ లక్ష్యం. వీటన్నిటిని తుంగలో తగ్గతూ హైలాండ్ త్రిని అప్పనంగా ఆంధ్రాకు చెందిన కాంట్రాక్టర్లకు అభివృద్ధి పేరుతో ప్రభుత్వ నిధులు వెచ్చించి ఐలాండ్ త్రి ని అప్పగించడం స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఉపాధి లేక తాము వలసలు పోతుంటే ఉన్న ఉపాధిని ఆంధ్ర పెత్తందారులకు ఇవ్వడం గత ప్రభుత్వంలో అప్పటి టూరిజం ఎండి ఆదేశాల మేరకు హైలాండ్ త్రి అప్పగించడంతో స్థానికులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. లక్నవరంలో జరిగే అభివృద్ధి పనులు తమకు ఉపాధి కలిగించాలని జిల్లా కలెక్టర్ ను స్థానికులు వేడుకుంటున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి స్థానికుల ఉపాధి కల్పించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

---

## నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

**జిడబ్ల్యుఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే**



వరంగల్ టౌన్, జూన్ 23 , మేజర్ న్యూస్: నేడు (సోమవారం) జీడబ్ల్యుఎంసీ ప్రధాన కార్యాల యంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే ఒక ప్రకటనలో తెలిపారు.

### ముత్యాలమ్మ దీవెనలతో కాలం సమృద్ధిగా కావాలి

మరిపెడ,జూన్ 23,మేజర్ న్యూస్(సూర్య):ముత్యాలమ్మ తల్లి చల్లని చూపులతో వానలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని,రైతన్నల ఇంట పంట సిరులు కురియాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ ఆకాంక్షించారు.ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని మూలమర్రి తండాలో ఇరిగేషన్ డీఈ భూక్య రాములు,తండా వాసుల ఆధ్వర్యంలో జరిగిన ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు గిరిజనులు సంప్రదాయ నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడే ఉన్న తండా వాసులతో కాసేపు మాట్లాడారు.స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. వాగుపై ఉన్న చెక్ డ్యాంల గురించి ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ దీవెనలతో కాలం సమృద్ధిగా కావాలని, పంట దిగుబడులు పెరిగి రైతన్నలకు శుభం కలుగాలన్నారు.ఈ సందర్భంగా తండాకు చెందిన మహిళల సంప్రదాయ బద్ధంగా బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టు మూడు ప్రదక్షణలు చేసి తల్లికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు తేజావత్ నెహ్రూ,పాశం నరేష్ రెడ్డి,తేజావత్ భరత్ కుమార్, కందిబండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం




హనుమకొండ, జూన్ 23, మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పని చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. హనుమకొండ జిల్లా పరిషత్‌లో ఎంపి పోరిక బలరాం నాయక్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కష్టపడితే ఆలస్యమైనా సరే విజయం ఏదో ఒక రోజు తప్పక మన దరికి చేరుతుందని తెలిపారు. బలరాం నాయక్ లాంటి నిస్వార్థమైన వ్యక్తిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం సన్మాన గ్రహీత , ఎంపి బలరాంనాయక్ మాట్లాడుతూ తన గెలుపు కోసం పని చేసి ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా సి.ఎం.రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూరు జూన్ 23.మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర పాలకుర్తి,నియోజకవర్గ, కాంగ్రెస్,పార్టీ,ఇంచార్జ్.అనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ,నాయకుల,ఆధ్వర్యంలో, సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చిత్రపటాల కు పాలాభిషేకం చేసినారు. అనుమాండ్ల..ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వాగ్దానం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఇచ్చిన మాట కట్టుబడి రుణమాఫీ చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్,రెడ్డి,కి,కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి,పాలాభిషేకం చేసినారు. కాంగ్రెస్ పార్టీ,రైతుల,అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఝూన్సీ రాజేందర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ,నాయకులు కార్యకర్తలు మహిళలు,రైతులు, యువజన సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎస్సీ సెల్ నాయకుల పరామర్శ



పర్వతగిరి( జూన్ 23 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని, వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాసు ఉప్పలమ్మ మరణించారు .ఉప్పలమ్మా దహన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరు కుడు వెంకటయ్య పాల్గొన్నారు. కుమారులైన వల్లందాస్ లక్ష్మణ్, వల్లందాసు ఏలీయా, వల్లం దాసు వెంకన్న లను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాన్ని ఓదార్చారు.ఈ కార్యక్రమములో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు జక్కీ గోపాల్,బొట్ల కనుక రాజు,బొమ్మ రవి, వశపాక రవికుమార్, నరుకుడు సాలయ్య,గౌరారపు యుగంధర్ లు పాల్గొన్నారు

## ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిని కలిసిన చరణ్ గౌడ్



కేసముద్రం, జూన్ 23, మేజర్ న్యూస్ (సూర్య): ఎన్ ఎస్ యు ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఆదివారం ఢిల్లీలోని ఎన్ ఎస్ యు ఐ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చరణ్ గౌడ్ మాట్లాడుతూ.. భవిష్యత్ కార్యాచరణ గురించి వరుణ్ చౌదరితో ముచ్చటించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎన్ ఎస్ యు ఐ హైదరాబాద్ సిటీ వైస్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ గౌడ్, యూనియన్ నాయకులు సతీష్ నాయక్ పాల్గొన్నారు.



## ఆలయ కమిటీ చైర్మన్ ఎన్నిక

### నడిపెల్లి రాజేశ్వర్ రావు



ఖానాపూర్ జూన్ 23,మేజర్ సూర్య న్యూస్ :. దర్మరావుపేట శ్రీ శివరామ క్షేత్రం‘ ఆలయంలో దుగ్యాల పాపారావు అధ్యక్షతన ఆలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధి కొరకై తగు సూచనలు సలహాలు ఇస్తూ ఆదివారం రోజు ఆలయ నూతన కమిటీ కార్యవర్గాన్ని 44 మందితో వేయడం జరిగినది.నూతన కమిటీ వివరములు గౌరవ అధ్యక్షులుగా దుగ్యాల పాపారావు, తాళ్లపెల్లి శ్రీనివాస్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ గా నడిపెల్లి రాజేశ్వర్ రావు,వైస్ చైర్మన్ వెన్ను సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి పోతరాజు కరుణాకర్,సహాయ కార్యదర్శిగాకూస కుమారస్వామి,మరియు దారం సోత్ బాలునాయక్,కోశాధికారిగా ఎర్రబెల్లి వసంతారావు, ముఖ్య సలహాదారులుగా అడ్డూరి మోహన్రావు, అనుముల వెంకటరెడ్డి, పాలేపాటి సంపత్ రావు, భూక్య మాన్సింగ్ నాయక్, కోదాటి వెంకటేశ్వరరావు బల్గూరి విజాకర్ రావుపాలకవర్గ సభ్యులుగా,కర్రే రమేష్ కోదాటి సంపత్రావు,చిర్ర లింగయ్య ఆరెల్లి రామచందర్ రావు,జంగిలి వెంకన్న కోరే రమేష్,పోల్సాని రవీంద్రావు, పంతంగి రజినీకాంత్,కోదాటి విద్యాసాగర్ రావు చిడిమండ్ల మోహన్ రెడ్డి, పీసరి ముత్తయ్య,పలేపాటి సంపత్ రావు, పెద్ద కొలుగూరి దేవేందర్,నాగినేని వెంకటేశ్వర్లు తక్కలపెల్లి కరుణాకర్ రావు,కొనుకటి సుధన్కొలుగూరి రవీందర్రావు,వడ్లకొండ కుమారస్వామి అటికే దేవేందర్,రాజబోయిన ప్రభాకర్, భాషబోయిన ఐలయ్య,కత్తాల సత్యనారాయణ రావు వేల్పుల సుధాకర్,కత్తాల రాజేశ్వర్ రావు లింగబత్తుల యాగస్వామి,పోల్సాని సంపత్ రావు,కాసోజు సోమయ్య, సుర్నేని భుజంగారావు,కత్తాల మాధవరావు భాషబోయిన అశోక్,కొడిమాల యాకస్వామి ఎర్రబెల్లి సంపత్ రావు,రాజబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగ మున్నూరు కాపు సంఘగ్రామ కమిటీ ఎన్నిక

### నూతనఅధ్యక్షులుగా ఆకులవెంకన్న గెలుపు





నెల్లికుదురు జూన్ 23 మేజర్ న్యూస్(సూర్య): మండల కేంద్రంలో పోటాపోటీగా మున్నూరు కాపు సంఘ గ్రామ కమిటీ ఎన్నికజరిగిందని మండల కమిటీ అధ్యక్షు లు సలుగు హనుమంతు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో నిముత్యాలమ్మ తల్లి గుడి ఆవరణంలో మండల కమిటీ అధ్యక్షులు హనుమంతు ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షులుగా నలుగురు అభ్యర్థులతోగ్రామశాఖకమిటీ ఎన్నిక నిర్వహించడంతోఆకుల వెంకన్న అత్యధిక మెజారిటీతోగెలిచారు.అనంతరంనూతన అధ్యక్షులుఆకుల వెంకన్న మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘంనెల్లికుదురులో127 మందికి సభ్యత్వం ఉన్నదని వారందరూ ఎన్నికలోపాల్గొని తనగెలుపుకు సహకరించారని అన్నారు.సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శిగా సలుగు వీరేష్,ఉపాధ్యక్షులు మద్దిసత్తయ్య,వద్దిముత్తయ్య,కోశాధికారి పనబోతులప్రభాకర్,సహాయకార్యదర్శులుగా పులిమురళి,బిట్ల సుమన్,కమిటీ సభ్యులు నల్ల కేశవులు,నల్లబెల్లి రవి,సలుగు బ్రహ్మాయ్య,నల్ల రమేష్,బొమ్మ రాతి వెంకన్న,మద్ది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత



గీసుగొండ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కొనాయమాకుల గ్రామానికి చెందిన పోలీస్ రాజు (38 సం) ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అతని 10వ తరగతి 2000-2001బ్యాచ్ కు చెందిన స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులకు 35వేల రూపాయలు,50 కేజీల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో పసుల రాజేందర్,వజ్ర రాజు,రాయగిరి రాజేందర్,ఎం.డి జహిర్,కోట బాబు, వాజిద్,వేణు,విష్ణుచందర్ ,సుందరయ్య ,సోని, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు మేలు

### గరీబ్ నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

### గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరపు సారన్న



గీసుగొండ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం12/12/2018నుండి 09/12/2023 వరకు రైతులు తీసుకున్న పంట రుణాలు మాఫీ చేయాలని తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా 16వ డివిజన్ గరీబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసారపు సారన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ ఏకధాటిగా చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో గరీబ్ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసారపు సారన్న,చక్క రమేష్ మార్త రాజశేఖర్,పెద్ద వెంకన్న ,గుర్రం వెంకటేశ్వర్లు, గొర్రె కరుణాకర్, మహిళలు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నియామకాన్ని రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు



భూపాలపల్లి రూరల్ జూన్ 23,మేజర్ న్యూస్ సూర్య :జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్టట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నియామకాన్ని తక్షణమే రద్దు చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ స్పోర్టట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నియామకంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. డిస్టిక్ స్పోర్టట్స్ అండ్ కల్చర్ ఆఫీసర్ నియామకాన్ని రహస్యంగా ఉంచడం సరికాదని జీవో నెంబర్ 80 ప్రకారం సీనియర్ పిడీలకు కేటాయించవలసిన నియామకాన్ని పీఈటీలకు నియామకరించడం సరికాదని వారు అన్నారు. కనీసం పత్రిక ప్రకటన చేయకుండా డిస్ట్రిక్ట్ స్పోర్టట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ నియమించడం పట్ల ఆయన తప్పు పట్టారు.జిల్లా లో ఉన్న సీనియర్ పీడీలను కాకుండా జూనియర్ పిఈటి కి ఇవ్వడం వెనక అతర్యం ఏంటి అని ప్రశ్నించారు.ఎలాంటి ప్రకటన లేకుండా పూర్తి స్థాయి విచారణ చేయకుండా జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్టట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ని నియమించడం వెనుక కలెక్టర్ హస్తము ఉందని ఆయన ఆరోపించారు. జిల్లాలో అర్హత కలిగిన సీనియర్ పిడిలను నియామకమించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమస్యపై భూపాలపల్లి ఎమ్మెల్యే స్పందించి అర్హత కలిగిన పిడీలకు మాత్రమే అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కుమ్మరి రాజు కోరారు.




# నేడు ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 23 (మేజర్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది

### బిజెపి మండల అధ్యక్షులు ముడుతన ప్రభాకర్



మల్హార్, జూన్ 23 మేజర్ న్యూస్ సూర్య: దేశం కోసం మహనీయులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని బిజెపి మల్హార్రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ జన సంఘ్ ను స్థాపించి, హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని ఏక్ దేశమే దో విధాన్, ధో ప్రధాన్, దో నిషాన్ నహి చలేగా' అంటూ జాతీ జాగృతికై గళమెత్తిన మార్గదర్శి, నిరంతరం దేశం కోసమే తపించిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లెవేణి రమేష్, రాఘం విజయ్ కుమార్, గాదనవేన రాజయ్య, అరుణ్, స్వామి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా



పెద్ద వంగర జూన్ 23సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండల సోషల్ మీడియా కార్యదర్శి దేశెట్టి వెంకటేష్ గత 12 సంవత్సరాలుగా బి ఆర్ఎస్ పార్టీకి పనిచేసే పార్టీలో ఎలాంటి పనులు కాకుండా ఉండడంతో గ్రామాల్లో ఉన్న మండల నాయకులతో ఎలాంటి పనులు కాకుండా ఉండటం వలన ఈరోజు బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగింది పెద్ద వంగర మండల కార్యదర్శి కి రాజీనామా పత్రాన్ని అందజేసినాడు.

# యోగాభ్యాసం ఆరోగ్యానికి ఎంతో మేలు



### టిటిడబ్ల్యు ఆర్డిసి కళాశాల పీవో రాధిక

ఏటూరునాగారం, జూన్ 23(మేజర్ న్యూస్ సూర్య ): శారీరకంగా మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి, యోగబ్యాసం సులువైన సాధనమని, టి టి డబ్ల్యూ ఆర్ డి సి, బాలికల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం పొందిన అధ్యాపకురాలు, పిఓ డాక్టర్ రాధిక ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, కళాశాలలో శనివారం సాయంత్రం యోగాబ్యాస ప్రదర్శన నిర్వహించారు. కళాశాలలో, జాతీయ సేవా పథకం విభాగం, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ






కార్యక్రమంలో 100 మందికి పైగా విద్యార్థులు,పాల్గొని ఆరోగ్యానికి మేలు చేసే, పలు వివిధ రకాలైన యోగాసనాలు చేసి ప్రదర్శించారు. యోగా దినోత్సవం పురస్కరించుకొని పాల్గొన్న విద్యార్థులకు రాధిక తగు సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఉమాదేవి, బోధ నేతర సిబ్బంది,విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# బి.జే.పీ.జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

### నివాళులు అర్పించిన పాలకుర్తి నియోజకవర్గ

### బి.జె.పి. కన్వీనర్ పూసాల. శ్రీమాన్

### తొర్రూర్ పట్టణ శాఖ అధ్యక్షులు పల్లె కుమార్

తొర్రూర్ జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ బస్టాండ్ సెంటర్లో, శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ గొప్ప,ధేశ,భక్తుడు.స్ఫూర్తి ప్రధాత.బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకుడు స్వర్గీయ,శ్రీ,శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా , వారికి ఘనంగా నివాళులు అర్పించడం, జరిగింది.బీజేపి,తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం,జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్,పూసాల.శ్రీమాన్ మాట్లాడుతూ, శ్యామా ప్రసాద్ ముఖర్జీ అఖండ భారత్ స్వాప్నికుడు,జమ్మూకాశ్మీర్,భారత్,లో,అంతర్భాగం అని,370ఆర్టికల్ ను రద్దు చేయాలని పోరాటం చేసి, కాశ్మీర్ కోసం తన ప్రాణాలను బలిదానం చేసిన గొప్ప ధేశ,భక్తుడని,కొనియాడారు.బీజేపి పూర్వపు జనసంఘ్ ను స్థాపించి అనతి కాలంలోనే ధేశం మొత్తం విస్తరింపజేసి నేటి పటిష్ట స్థితికి కారణభూతుడని తెలిపారు.కశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయాలని ఎలుగెత్తి చాటి కాశ్మీర్ జైల్లో ప్రాణ త్యాగం చేశారని,తెలిపారు.నరేంద్ర మోడీ గారు ప్రధాన మంత్రిగా భాధ్యతలు



చేపట్టిన తర్వాత ఆర్టికల్ 370 రద్దు చేసి కల్లోల కాశ్మీర్ లో శాంతిని పునరుద్ధరించి శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని నెరవేర్చారు అని,తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ, నాయకులు పైండ్ల రాజేష్,, గట్ల. భరత్,సిహెచ్.విజయ్,కుమార్,నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్,శీలం శ్రీనాథ్, నడిగడ్డ.సందీప్,కుమ్మరికుంట్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం



### వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ , జూన్ 23, మేజర్ న్యూస్: రైతలకు 2 లక్షలు రుణమాఫీ ఏకకాలంలో రుణమాఫీ చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాలను 6 విడుతలుగా చేశారని పేర్కొన్నారు. కేసిఆర్ కేవలం 11, 930 కోట్ల మాత్రమె మాత్రమే చేశారని తెలిపారు. పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ





విషయంలో రైతులను మోసం చేసిందని పేర్కొన్నారు. రుణమాఫీ పై మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు రాజీనామా కు మాజీ మంత్రి హరీష్ రావు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిసిసి అద్యక్షురాలు , మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు. కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, మామిండ్ల రాజు, చీకటి శారద ఆనంద్, నసీం జాహన్, వీరగంటి రవీందర్, నలుబోల సతీష్, నాయిని లక్ష్మా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, సయ్యద్ రజాలి, డాక్టర్ రామకృష్ణ, బంక సరళ సంపత్ యాదవ్., ఏం.వి. సమతా రాజు, గుంటి స్వప్న, కొంటె సుకన్య,, లహరి, నల్ల సత్యానారాయణ, కట్ట రఘుపాల్ రెడ్డి, తౌటం రవీందర్, సయ్యద్ అజ్గర్, మొహమ్మద్ సమాద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేస్తున్న మోదీ

### బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

పరకాల, జూన్ 23, మేజర్ న్యూస్: డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. ఆదివారం పరకాల బిజేపి పార్టీ కార్యాలయంలో బిజేపి పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశం, ఒకే జెండా , ఒకే రాజ్యాంగం ఉండాలని అన్నారు. ప్రతి బిజేపి కార్యకర్త డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్పి జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణచారి, మార్త రాజభద్రయ్య,, ఎర్రం రామన్న, బొ జ్జపెల్లి సుభాష్, గాజుల సంపత్, చందుపట్ల రమణా రెడ్డి, నాగెల్లి రంజిత్, దంచనాల సత్యనారాయణ, ముత్యాల దేవేందర్, దామ సతీష్, మధుకర్, రజనీకాంత్, రామకృష్ణ, బిజేపి నేతలు పాల్గొన్నారు.



# భారతదేశంలో చాలా వేగంగా ఎదుగుతున్న మీడియా

### గొంతు లేని వారి గొంతుకగా మీడియా పని చేయాలి

### మీడియా వాస్తవాలు రాయాలి

### కేయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం

కేయూ క్యాంపస్, జూన్ 23, మేజర్ న్యూస్: ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూరవిద్య కేంద్రంలోని జర్నలిజం (రెగ్యులర్) విభాగంలో 2022 –2024 విద్యా సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్టుగా రాయాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్ తో పాటు, స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్ తో పాటు, దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించుకునేలా సంబంధిత దూరవిద్యా కేంద్రం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకొని జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డు చేయడంతో పాటు ఎడిటింగ్ చేయడంతో పాటు, మీడియాలో వచ్చే వార్తలను కూడా రికార్డ్ చేసి ఎడిటింగ్



చేసేటువంటి ప్రక్రియలో మెలకువలను నేర్చుకోవాలన్నారు. ఈ దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణామాలను ఆకలింపు చేసుకొని వాస్తవాల ప్రతిపాదికన వార్తలు రాయాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పని చేయాలని ఆచార్య రామచంద్రం అన్నారు. కేయూ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని, కొన్ని మీడియా సంస్థలు పెట్టుబడికి కట్టు కథల వార్తలు రాస్తున్నాయని నిశితంగా విమర్శించారు. జర్నలిజం కోర్స్ ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని, సమాజం పట్ల జర్నలిస్టుల నిషిత దృష్టి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని, ప్రతి సంవత్సరం 15 మంది విద్యార్థులకు ప్లేస్ మెంట్ లభిస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని తెలిపారు. రెగ్యులర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మిషన్లు పెరిగాయన్నారు. దూర విద్యా కేంద్రం ఆధీనంలో ఉన్న మీడియా యూనిట్, స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్, గ్రంధాలయం లను జర్నలిజం రెగ్యులర్ విద్యార్థులు వినియోగించేలా అనుమతి ఇచ్చినందుకు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, డాక్టర్ డి.శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూర విద్యా కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్, మానస,శివకృష్ణ,అన్నపూర్ణ తో పాటు మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీతో రైతులకు న్యాయం

### జన్ను రాజు, 16వ డివిజన్ గ్రామపార్టీ అధ్యక్షులు

గీసుగొండ మేజర్ జూన్ 23 న్యూస్ (సూర్య): తెలంగాణ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా ఇచ్చిన మాటప్రకారం కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 12.2018 నుండి డిసెంబర్ 09.2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులకు ఒకే సారి రూ.2 లక్షల రుణమాఫీ పై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించటం పై రైతులు సంతోషం వ్యక్తం చేసినట్లు 16 వ డివిజన్ ధర్మారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జన్ను రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిలిచి రైతును రాజుగా చేయడమే ధ్యేయంగా పనిచేసి రైతుల కోసం అహర్నిశలు కృషి చేసే విధంగా బడ్జెట్ లో 31,000 కోట్లతో,2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని అన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసే విధంగా కేబినెట్ సమావేశంలో తీర్మానం చేయడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు




పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సన్మానం

వరంగల్ టౌన్, జూన్ 23, మేజర్ న్యూస్: టియూడబ్ల్యూజే (ఐజేయు) తెలంగాణ రాష్ట్ర కమిటీలో చోటు సంపాదించుకున్న జర్నలిస్టులకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సియాసత్ పత్రిక సీనియర్ పాత్రికేయులు ఇస్మాయిల్ జబి ఆధ్వర్యంలో ఉర్సు దర్గా మాషుకే రబ్బాని పీఠాధిపతి ఉబేద్ బాబా ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర కమిటీలో ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు. సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఇటీవల ఖమ్మంలో నిర్వహించారు. ఈ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులుగా కంకణాల సంతోష్, పెండెం వేణు మాధవ్ రావుల ను ఎన్నుకున్నారు. వీరిని పూలమాలలు , శాలువాల తో బాబా సత్కరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్యను ఉబేద్ బాబా తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. అనంతరం ఉబేద్ బాబాను రాష్ట్ర కమిటీ, ప్రెస్ క్లబ్ బాద్యులు,యూనియన్ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ సంగోజు రవి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి



మట్ట దుర్గాప్రసాద్, వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ నయీమ్, పెరుమాండ్ల మధు,సాజిద్, ఎండీ.అమీర్, హుస్సేన్ పాషా, అమీర్, అక్రం, కలికోట శ్రీధర్, నయీం పాల్గొన్నారు.

# ఆనాటి మధుర జ్ఞాపకాలు మర్చిపోలేం




### భావోద్వేగానికి లోనైనా పూర్వ మిత్రులు

### తమ సాధక బాధకాల్లో నిమగ్నమై

మల్హర్, జూన్ 23 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ సెకండరీ ఓల్ పాఠశాలలో 1989-1990 పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం రోజున నిర్వహించుకున్నారు. దాదాపు 34 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని వారు ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. సందర్భానుసారం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు తొలుతగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనాటి రోజులు తిరిగి రానివని, చేసినా అల్లర్లు ఆనాటి ఆటలు పాటలు చిందులు, గుర్తు చేసుకుంటూ విద్యార్థి జీవితం మర్చిపోలేనిదని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ప్రతి పౌరుడు విద్యార్థి దశలో సంతోషంగా గడపాలని సూచిస్తూ వారి వారి పిల్లల విద్యాభ్యాసం గురించి చర్చించుకుంటూ చిన్ననాటి మిత్రులతో పంచుకున్నారు.

ప్రతి మిత్రుని జీవితంలో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ వీడ్కోలు పలికారు.

## జిన్నికుంట తూమును వెంటనే తెరవాలి

### తండా బాధితులు

### పొలాలుమునిగినష్టం వాటిల్లుతుందన్న రైతులు



నెల్లికుదురు జూన్ 23 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని రత్తిరాంతండా శివారుజమ్మికుంట కుంటకున్న తుమునువెంటనే తెరవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం బాధితుల విలేకరులతో మాట్లాడుతూ తూము మూసివేయడంతో సర్వే నెంబర్203, 204,205,కాచికల్ శివారుసర్వేనెంబర్ 364,358లో గల సుమారు 15 ఎకరాలపంట నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జి.కిషన్, భూక్యరాంజి,గూగులోతువెంకన్న, గుగులోతు దస్రు,బాలాజీ లకుచెందిన వ్యవసాయ భూమిలో నీరునిలిచి పంటలుపాడైపోతున్నాయని అన్నారు. గతంలో తహసిల్దార్ కు ఈ విషయంపై పలుమార్లు వినతి పత్రం అందజేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని,ఇప్పటికైనా అధికారులు స్పందించి తూములు తెరిచేలాచర్యలు చేపట్టాలని కోరారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కలను నెరవేర్చిన ప్రధాని మోదీ

### బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



హనుమకొండ , జూన్ 23, మేజర్ న్యూస్ : ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూ కాశ్మీర్‌కు ఉన్న స్వయం ప్రతిపత్తి తొలగించి సమైక్య భారత్ సాధించి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెరవేర్చి వారికి అసలైన నివాళి అర్పించారని బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ బిజేపి జిల్లా కార్యాలయంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా రావు పద్మ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడారు. కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, కొలను సంతోష్, జువ్వాడి నరసింగరావు, రాజేంద్రప్రసాద్, రాంబాబు, నాను నాయక్, జైపాల్ రెడ్డి , శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, ఉష, మంజుల రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం




### ధరలను నియంత్రణకై 26న జిల్లా వ్యాప్తంగా ధర్నాలు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

హనుమకొండ , జూన్ 23, మేజర్ న్యూస్: పెరిగిన ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులకు మోయలేని భారంగా మారిందని అన్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటాయని, టమాట, పచ్చి మిర్చి కిలో రూ. 100కు చేరుకున్నాయని అన్నారు. ఉల్లిగడ్డ కిలో రూ. 50కి చేరుకుందని, గడిచిన వారం,పది రోజులలోనే ధరలు అమాంతం పెరిగినా పాలకులు చోద్యం చూస్తున్నారని అన్నారు. పేదలు, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగినా కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని అన్నారు. పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాలలో ఈ ధర్నాలను



విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, నకీర్త ఓదెలు, బాషబోయిన సంతోష్, వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, కొట్టెపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, రాసమల్ల దీనా, కామెర వెంకటరమణ, ఇల్లందుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా శౌర్య పతాకాన్ని అందుకున్న మహబూబాబాద్ టౌన్ సిఐ దేవేందర్

### ఏటూరునాగారం గ్రామ ప్రజల హర్షం వ్యక్తం

### పలువురి అభినందనలు




ఏటూరునాగారం, జూన్ 23( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం గ్రామానికి చెందిన, పెండ్యాల దేవేందర్ పోలీసు శాఖలో,ఉద్యోగం సాధించి,చిన్న స్థాయి నుండి పలువురి మన్ననలు పొందిన విషయం స్థానికులకు తెలిసిందే.ఇటీవల ఆ శాఖలో పనిచేసున్న వారిని,గుర్తించి ప్రభుత్వం సేవా పతకాలను అందచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. శనివారం రాష్ట్ర డీజీపీ రవి గుప్తా,ఈ విషయం పరిగణనలోకి తీసుకుని మహబూబాబాద్ జిల్లాలో 5 గురిని గుర్తించి సేవా పతకాలను అందచేసింది.గ్రామస్థుడు అయిన దేవేందర్ కు,ఈ పురస్కారం దక్కడం, హర్ష నీయమని,పలువురు చరవాణితో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కూడా బాబా దేవాలయం కమిటీ సభ్యులు చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, సెక్రటరీ సతీష్ సతీశ్, వైఎస్ సెక్రెటరీ రమేష్, కోశాధికారి వెంకట్రావు తోపాటు అర్చకులు బాను ప్రకాష్ శర్మ,, మైనర్ బాబా ,పర్వతాల దయాకర్,నూతి రమేష్,బానోత్ శ్రీనివాస్, కోడి వెంకట్, కొండా సమ్మయ్య,గండపల్లి నర్సయ్య, కడివేండి నర్సిహచారి, బట్టు రమేష్,రెబ్బల లక్ష్మణ్,రామాలయం కమిటీ చైర్మన్ మోడం రమేష్, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాల్లో స్వాగతం పలుకుతున్న ఎర్ర పూల చెట్లు...!



చెన్నారావుపేట జూన్ 23 (సూర్య మేజర్ న్యూస్): గ్రామంలో ఎర్ర పూల చెట్లు పలువురిని స్వాగతం పలుకుతున్నాయి. మండలంలోని ఎల్లాయ గూడెం, బోజేర్వు గ్రామాలలో రోడ్డుకు ఇరువైపుల హరితహారంలో నాటిన ఎర్ర పూల చెట్లు చెట్ల నిండా ఎర్రని పూలతో నిండిపోయి గ్రామంలోకి వచ్చేవారికి స్వాగతం పలుకుతున్నట్లు కనిపిస్తున్నాయి. ఇవి పలువురిని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.





## అభిమాని తన రక్తంతో గీయించిన ఎమ్మెల్యే యశస్విని చిత్రం

జనగాం జూన్23మేజర్ న్యూస్ సూర్య: జనగాం జిల్లా దేవరుప్పుల మండలానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్త లోడంగి అశోక్ తన రక్తంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి చిత్రపటం గీయించి తన అభిమానాన్ని చాటుకున్నాడు.ఈ మేరకు ఆదివారం పాలకుర్తి మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, బోనగిరి యాకస్వామి,మండల ఎస్సీసెల్ ఇనుముల నాగరాజు,నరేందర్, మాసంపెల్లి.సాత్విక్ పటేల్ (సోషల్ మీడియా జనగామ జిల్లా) తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

### ఏం సిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న

గూడూరు జూన్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : గూడూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఎం సిపిఐ( యు) పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న అన్నారు ఆదివారం ఎంసీపిఐ( యు)మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం ముందు దీనికి సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం సిపిఐ(యు) పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న మాట్లాడుతూ



గూడూరు మండల విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్ తర్వాత డిగ్రీ చదువుల కోసం నర్సంపేట మహబూబాద్ ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించి ప్రజ లు ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రజల ఆస్తుల రక్షణ నిమిత్తం అగ్నిమాపక కేంద్రం ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు సంబంధిత ప్రభుత్వాధికారులు స్పందించి డిగ్రీ కాలేజ్ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యు )పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, గూడూరు మండల కార్యదర్శి బందెల వీరస్వామి, నాయకులు కటకం బుచ్చి రామయ్య ,ధారావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కాపాడుకోవాలి



భీమదేవరపల్లి, జూన్ 23, మేజర్ న్యూస్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని కాపాడుకోవాలని, మనమంతా ఆచరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు అంబేద్కర్ రీడింగ్ రూమ్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు నిర్మాణాత్మకంగా చేసుకోవచ్చన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. విద్యార్థులను చదువుల వైపు ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీటు సాధించే తన నియోజకవర్గ విద్యార్థులకు ప్రభుత్వానికి చెల్లించే ఫీజులను తానే చెల్లిస్తానని మంత్రి అన్నారు. తన తల్లిదండ్రులు చదువుకోలేదని, కానీ కష్టపడి తమను చదివించడంతో తాను ఈ స్థాయిలో ఉన్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. తమ పిల్లలని ప్రతి తల్లిదండ్రులు తప్పకుండా చదివించాలని కోరారు. పిల్లల చదువులకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం విద్యా, వైద్యానికి ప్రాధాన్యతను ఇస్తుందన్నారు . 1100 కోట్ల రూపాయలతో పాఠశాలల పున ప్రారంభం నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్తు, తదితర వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనతో కొత్త వాతావరణం కనిపిస్తుందన్నారు. గత పది సంవత్సరాల నుండి టీచర్ల నియా మకం జరగలేదని, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణకు కమిటీని ప్రభుత్వం వేసిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని జీరో నుంచి పీజీ వరకు చదివినవారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు హుస్నాబాద్ తిరుమల గార్డెన్ లో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో విద్య వైద్యం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి అంబేద్కర్, పూలే ఆలోచనల విధానంతో అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని మనమంతా తప్పకుండా ఆచరించాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులను కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, జడ్పీటీసీ రవీందర్, వైస్ ఎంపీపీ ఎర్రా, అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








## నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**



వరంగల్ టౌన్, జూన్ 23 ,మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎం పి. డి. ఓ. లు, తదితర అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం

పరకాల , జూన్ 23, మేజర్ న్యూస్: రైతలకు 2 లక్షలు రుణమాఫీ ఏకకాలంలో రుణమాఫీ చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు కొలుగూరి రాజేశ్వర్ రావు, కొక్కిరాల తిరుపతిరావు లు అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు కొలుగూరి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాలను 6 విడుతలుగా చేశారని పేర్కొన్నారు. కేసిఆర్ కేవలం 11, 930 కోట్ల మాత్రమే చేశారని తెలిపారు. పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసిందని పేర్కొన్నారు. రుణమాఫీ పై మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు రాజీనామా కు మాజీ మంత్రి హరీష్ రావు సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వినుపాల బాబురావు, గండ్ర ప్రకాష్ రావు, దగ్గు కాంతారావు, రవీందర్ రావు, జగన్ రావు ,కొక్కిరాల రాజేశ్వరరావు ,సంజీవ్, విద్యాసాగర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు



